


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -102 శుక్రవారం 27 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## అనంత విశ్వంలో కొత్త గ్రహం

### జేమ్స్ వెబ్ టెలిస్కోప్ తో తొలి కొత్త గ్రహం ఆవిష్కరణ

టీడబ్ల్యూప 7బి గా పేరు, అత్యంత తక్కువ బరువున్న గ్రహం ఇది

యువ నక్షత్రం సీఈ యాంట్లియే చుట్టూ తిరుగుతున్న గ్రహం

ధూళి వలయంలో దాగి ఉన్న గ్రహాన్ని గుర్తించిన ఇన్ఫ్రారెడ్ కెమెరాలు

గ్రహాల ఏర్పాటుపై కొత్త విషయాలు తెలిపే కీలక ఆవిష్కరణ



2లో

## రోడ్డు ప్రమాదంలో ఏపీ పోలీసుల మృతి...

### సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

- కేసు విచారణకు హైదరాబాద్ వెళుతున్న ఏపీ పోలీసులు
- కోదాడ వద్ద రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో ఆలమూరు ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ మృతి
- మరో కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్‌లకు తీవ్ర గాయాలు
- మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అధికారులకు సీఎం ఆదేశం




# డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

: సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర హెచ్చరిక



గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తామని ప్రమాణ స్వీకారం రోజే చెప్పానన్న రేవంత్

డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన

విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం



హైదరాబాద్,**జూన్26(జర్నలిస్ట్ వార్త):**రి తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఫార్మా రంగాల్లో దేశానికే తలమానికంగా నిలుస్తోందని, అలాంటిది గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అది మనందరి వైఫల్యమే అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మిగతాది 2లో...



## రాజ్యాంగమే సర్వోన్నతం..

- తీర్పు చెప్పేటప్పుడు జడ్జిలు స్వతంత్రంగా ఆలోచించాలి.
- ప్రజలు ఏమనుకుంటారనేది పట్టించుకోవద్దు: సీజేఐ
- జస్టిస్ బి.ఆర్. గవాయ్ కీలక వ్యాఖ్యలు
- తన వరకు రాజ్యాంగమే సర్వోన్నతం.. పార్లమెంట్ కాదన్న సీజేఐ
- చట్టసభలకు రాజ్యాంగ మౌలిక స్వరూపం మార్చే అధికారం లేదని వెల్లడి
- మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన సన్మాన సభలో సీజేఐ ప్రసంగం

2లో



### ఉద్యోగులు, పెన్షనర్లకు

## తెలంగాణ సర్కార్ తీపికబురు

2లో

- పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం..
- రూ.180 కోట్లు విడుదల
- నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సుమారు 26,519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి

### ఎస్సీఓ ఉమ్మడి ప్రకటనపై సంతకానికి

## రాజ్‌నాథ్ నిరాకరణ

- చైనాలో ఎస్సీఓ రక్షణ మంత్రుల భేటీలో కీలక పరిణామం
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని విధానంగా వాడుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ విమర్శ
- పహల్గామ్ దాడిని ప్రస్తావించిన రక్షణ మంత్రి, పాక్‌కు పరోక్ష చురకలు
- తీవ్ర భిన్నాభిప్రాయాలతో అసలు ఉమ్మడి ప్రకటన జారీచేయని ఎస్ సీఓ
- చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ ద్వైపాక్షిక చర్చలు, సైనిక హాట్‌లైన్‌పై ప్రస్తావన



న్యూఢిల్లీ,**జూన్26(జర్నలిస్ట్ వార్త):**రిఅంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారుమిగతాది 2లో...

### ఇద్దరు కేంద్రమంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు

## ఏం చేస్తున్నారు?



హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం

కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

గుజరాత్‌కు రూ.2 లక్షల కోట్ల బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ఇచ్చారన్న కేటీఆర్

కనీసం మెట్రో కూడా ఇవ్వరా అని నిలదీత

హైదరాబాద్ **జూన్26(జర్నలిస్ట్ వార్త):**రి
హైదరాబాద్ నగరం మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్నవారు,మిగతా 2లో...

### ఆర్టీఏ కార్యాలయాల్లో

## ఏసీబీ సోదాలు

హైదరాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో ఏకకాలంలో తనిఖీలు

ఉప్పల్, తిరుమలగిరి, మన్నెగూడ ఆర్టీఏ ఆఫీసుల్లో అధికారుల పరిశీలన

తిరుమలగిరిలో ఇద్దరు క్లర్కులు, 10 మంది ఏజెంట్ల పట్టివేత

ఉప్పల్‌లో 10 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్న ఏసీబీ

డీఎస్పీల ఆధ్వర్యంలో కీలక దస్త్రాల తనిఖీ




హైదరాబాద్ **జూన్26(జర్నలిస్ట్ వార్త):**రి
రాష్ట్రం లో ఏసిబి అధికారులు వరుస దాడులతో ప్రభుత్వాధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తం గా 33 ఆర్టీఓ కార్యాలయాలు, సరిహద్దుల్లోని ఆర్‌టిఏ చెక్‌పోస్టులపై గురువారం ఏక కాలంలో దాడులు చేశారు. గ్రేటర్ పరిధిలోని ఉప్పల్, తిరుమలగిరితో పాటు మరో ఎనిమిది చోట్ల, రాష్ట్రవ్యాప్తంగా కా మారెడ్డి, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలో ని ఆర్‌టిఏ కార్యాలయాలతో పాటు మరో 19 ఆర్‌టిఏ ఆఫీసులు, చెక్‌పోస్టులపై మొ త్తంగా 33 కార్యాలయాలు, చెక్‌పోస్టులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడు లు చేసి సుమారుగా రూ.1,81, 030 నగదును స్వాధీనం చేసుకున్నారు. గత సంవత్సరం జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా పలు ఆర్‌టిఏ కార్యాలయాలపై ఏమిగతాది 2లో...

## ఎస్సీఓ ఉమ్మడి ప్రకటనపై సంతకానికి

# రాజ్‌నాథ్ నిరాకరణ

(మొదటి పేజీ తరువాయి)
ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది.సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్ సీఓ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు.సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. "ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్ సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవు" అని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించరాదని ఆయన పిలుపునిచ్చారు.ఈ చైనా పర్యటనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

**• పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం.. • రూ.180 కోట్లు విడుదల**

హైదరాబాద్,**జూన్26(జర్నలిస్ట్ వార్త)**:రి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఓ శుభవార్త అందించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.180.30 కోట్ల విలువైన వైద్య బిల్లుల బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

# రోడ్డు ప్రమాదంలో ఏపీ పోలీసుల మృతి...

## సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

**జూన్26(జర్నలిస్ట్ వార్త)**:రి
కేసు విచారణ నిమిత్తం కారులో హైదరాబాద్ వెళుతున్న ఏపీ పోలీసుల బృందం కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురికావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు పోలీసులు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.ఈ దురదృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎం. అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ ఈ ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్‌లకు అందుతున్న వైద్య సహాయం గురించి అధికారులతో మాట్లాడినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించినట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు, అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చంద్రబాబు వివరించారు. బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

# రాజ్యాంగమే సర్వోన్నతం..

**• మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన సన్మాన సభలో సీజేఐ ప్రసంగం**

పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలకు న్యాయమూర్తులు సంరక్షకులని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పేర్కొన్నారు. తీర్పు వెలువరించేటపుడు స్వతంత్రంగా ఆలోచించాలని న్యాయమూర్తులకు సూచించారు. తీర్పుపై ప్రజలు ఏమనుకుంటారనే విషయం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు చేసే వ్యాఖ్యలు కోర్టు తీర్పులపై ప్రభావం చూపకూడదన్నారు. ఈమేరకు తన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతిలో నిన్న జరిగిన సన్మాన సభలో సీజేఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు.భారతదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమని, ప్రజాస్వామ్యంలోని మూడు ప్రధాన అంగాలైన కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేస్తాయని జస్టిస్ బి.ఆర్. గవాయ్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని మార్చలేదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఆయన గుర్తుచేశారు.చాలామంది పార్లమెంటే అత్యున్నతమైనదని భావిస్తారని, కానీ తన అభిప్రాయం ప్రకారం భారత రాజ్యాంగమే సర్వోన్నతమని జస్టిస్ గవాయ్ చెప్పారు. "ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలలో ఏది గొప్పదనే చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, ఈ మూడు వ్యవస్థలూ రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలోనే పనిచేస్తాయి," అని ఆయన వివరించారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చినంత మాత్రాన ఒక న్యాయమూర్తి స్వతంత్రుడైపోరని సీజేఐ అభిప్రాయపడ్డారు. "పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలకు తాము సంరక్షకులమనే విషయాన్ని న్యాయమూర్తులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మాకు కేవలం అధికారమే కాదు, బాధ్యత కూడా ఉంది," అని ఆయన నొక్కి చెప్పారు.తాను ఎప్పుడూ తన తీర్పులు, పని ద్వారానే మాట్లాడతానని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులకు కట్టుబడి ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. "బుల్డోజర్ చర్యలకు" వ్యతిరేకంగా తాను ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, నివాసం పొందే హక్కు అత్యున్నతమైనదని పేర్కొన్నారు. తాను ఆర్కిటెక్ట్ కావాలనుకున్నప్పటికీ, తన తండ్రి కోరిక మేరకు న్యాయవాది వృత్తిని ఎంచుకున్నానని జస్టిస్ గవాయ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నందుకు తన తండ్రి అరెస్ట్ కావడంతో న్యాయవాది కాలేకపోయారని తెలిపారు.

# ఇద్దరు కేంద్రమంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు?

(మొదటి పేజీ తరువాయి)
బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వారు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.
కేటీఆర్ మాట్లాడుతూ, "గుజరాత్ రాష్ట్రానికి సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును కేంద్రం మంజూరు చేసింది. మరి, హైదరాబాద్ నగరానికి అత్యంత కీలకమైన మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు అనుమతులు ఇవ్వలేరా?" అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.తెలంగాణ నుంచి కేంద్ర ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారని గుర్తు చేస్తూ, వారంతా రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఎందుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. వారి నిర్లక్ష్యం వల్లే హైదరాబాద్ అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతున్నాయని ఆయన ఆరోపించారు.

# అనంత విశ్వంలో కొత్త గ్రహం ఆవిష్కరణ

న్యూఢిల్లీ,**జూన్26(జర్నలిస్ట్ వార్త)**:రి
అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తూ, నాసాకు చెందిన ప్రఖ్యాత జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ (జేమ్స్ వెబ్) ఒక చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. సౌర కుటుంబం వెలుపల గ్రహాలపై పరిశోధనలు ప్రారంభించిన మూడేళ్ల అనంతరం, తొలిసారిగా ఓ సరికొత్త గ్రహాన్ని స్వయంగా గుర్తించి, ఖగోళ శాస్త్రంలో తనదైన ముద్ర వేసింది.

**బుల్లి గ్రహం 'టీడబ్ల్యూఏ 7బి' ఆవిష్కరణ**

జేమ్స్ వెబ్ ద్వారా ఆవిష్కృతమైన ఈ నూతన గ్రహానికి శాస్త్రవేత్తలు 'టీడబ్ల్యూఏ 7బి' అని నామకరణం చేశారు. ఇప్పటివరకు ప్రత్యక్షంగా చిత్రీకరించిన పరాయి గ్రహాల్లో ఇదే అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగినది కావడం గమనార్హం. దీని బరువు మన సౌర కుటుంబంలోని గురు గ్రహంతో పోలిస్తే కేవలం 0.3 రెట్లు (భూమి కన్నా సుమారు 100 రెట్లు ఎక్కువ) మాత్రమే ఉంటుందని, గతంలో కనుగొన్న ఇలాంటి గ్రహాల కన్నా ఇది పది రెట్లు తేలికైనదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ బుల్లి గ్రహం, భూమి నుంచి సుమారు 111 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'సీఈ యాంట్లియే' (టీడబ్ల్యూఏ 7) అనే అతి పిన్న వయసు నక్షత్రం చుట్టూ పరిభ్రమిస్తోంది. ఈ నక్షత్రం వయసు కేవలం 64 లక్షల సంవత్సరాలు మాత్రమే.

**ఇన్‌ఫ్రారెడ్ కెమెరాల మాయాజాలం**

'టీడబ్ల్యూఏ 7బి' గ్రహాన్ని దాని మాతృ నక్షత్రమైన సీఈ యాంట్లియే చుట్టూ ఆవరించి ఉన్న ధూళి, శిథిలాల వలయంలో (%ఎవఎతీఱం ఎఱంఎ%) జేమ్స్ వెబ్ అత్యంత చాకచక్యంగా గుర్తించింది. టెలిస్కోప్‌లో అమర్చిన శక్తివంతమైన మిడ్-ఇన్‌ఫ్రారెడ్ ఇన్‌స్ట్రుమెంట్ (ఎంఐఆర్ఐ) మరియు దాని కరోనాగ్రాఫ్ ఈ ఆవిష్కరణలో కీలక పాత్ర పోషించాయి. కరోనాగ్రాఫ్ సహాయంతో నక్షత్రం నుంచి వెలువడే ప్రకాశవంతమైన కాంతిని నిరోధించి, దాని సమీపంలో పరిభ్రమిస్తున్న మసకబారిన గ్రహాన్ని విజయవంతంగా చిత్రీకరించారు. ధూళి వలయంలోని ఖాళీ ప్రదేశంలో ఈ గ్రహం ఉనికిని కనుగొనడం విశేషం.

**గ్రహాల ఏర్పాటుపై నూతన వెలుగులు**

ఈ ఆవిష్కరణ గ్రహాల ఏర్పాటు, పరిణామ క్రమంపై ఇప్పటికే ఉన్న సిద్ధాంతాలకు మరిన్ని కీలక ఆధారాలను అందిస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా, యువ నక్షత్రాల చుట్టూ గ్రహాలు ఎలా ఏర్పడతాయో అర్థం చేసుకోవడానికి 'టీడబ్ల్యూఏ 7బి' ఒక ముఖ్యమైన కేస్ స్టడీగా ఉపయోగపడుతుంది. అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగిన గ్రహాలను కూడా గుర్తించగల జేమ్స్ వెబ్ అమోఘమైన సామర్థ్యం, భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన ఆవిష్కరణలకు బాటలు వేస్తుందని పరిశోధకులు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశోధన ద్వారా గ్రహాలు, వాటి చుట్టూ ఉండే ధూళి వలయాల మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు వీలు కలుగుతుంది.

# డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే డ్రగ్స్ మాఫియాకు గట్టి హెచ్చరిక చేశానని, తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు కన్నెత్తి చూసినా వారి వెన్ను విరుస్తామని స్పష్టం చేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాలకు పురిటిగడ్డ. అలాంటి గడ్డ డ్రగ్స్‌కు నిలయంగా మారితే అది రాష్ట్రానికే అవమానకరం" అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుంటున్నారని, ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని హెచ్చరించారు. శత్రుదేశాలు ఒక దేశాన్ని దెబ్బతీయడానికి ఎలాంటి మార్గాలైనా ఎంచుకోవచ్చని, కొవిడ్ లాంటి వైరస్‌లను లేదా డ్రగ్స్‌ను కూడా ప్రయోగించవచ్చని అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాలు రవాణా చేసే వారు తెలంగాణ సరిహద్దుల్లోకి అడుగుపెట్టాలంటేనే వణికిపోయేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు, పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



ఒకప్పుడు యుద్ధాలు, సైనికులు అనగానే పంజాబ్ రాష్ట్రం గుర్తుకు వచ్చేదని, అలాంటి పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యువతను సరైన మార్గంలో నడిపించి, అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే కొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశానికి ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు రాకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, పౌరులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సబ్జెక్టు టీచర్లు, పీఈటీలతో పాటు 'బిహేవియర్ అబ్జర్వర్స్'ను కూడా నియమించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో కూడా గంజాయి, డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో డ్రగ్స్ దొరికితే సంబంధిత యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అన్నారు.
గంజాయి సాగు, సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ 'ఈగల్' బృందం నిరంతరం నిఘా పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండ పాల్గొనడంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. "ఎంత బిజీగా ఉన్నప్పటికీ, యువతకు మంచి సందేశం ఇవ్వాలనే తపనతో, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలనే ఆకాంక్షతో వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు" అని అన్నారు. ఈ సదస్సులో నిర్మాత దిల్‌రాజు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)
సిబి అధికారులు దాడులు చేసిన విషయం తెలిసింది. ఈ సంవత్సరం మరోసారి ఏసిబి అధికారులు ఆర్‌టిఏ కార్యాలయాలపై దాడులు చేయడం సంచలనంగా మారింది.గురువారం గ్రేటర్ పరిధిలో జరిగిన దాడులు హైదరాబాద్ ఏసిబి డీఎస్పీ శ్రీధర్, రంగారెడ్డి జిల్లా డిఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ నేపథ్యంలోనే ఆర్టీఓ ఏజెంట్లను ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఉప్పల్, తిరుమలగిరి ఆర్టీఓ కార్యాలయాలపై ఏసిబి అధికారులు మెరుపు దాడులు చేశారు. ఏకంగా కార్యాలయం గేటు మూసివేసి తిరుమలగిరిలో 10 మంది ఏజెంట్‌లను, ఉప్పల్‌లో మరో 10 మంది ఏజెంట్లను ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామంతో ఆర్టీఓ కార్యాలయం పరిధిలో ఉన్న మరికొందరు ఏజెంట్లు అక్కడి నుంచి పరారయ్యారు. డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవింగ్ టెస్ట్, వాహనాల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వాహనదారులు ఏసిబి రెయిడ్స్ నేపథ్యంలో కొన్ని గంటల పాటు కార్యాలయం నుంచి పనికాకుండానే అక్కడి నుంచి నిష్క్రమించడం విశేషం.ఏజెంట్ల ఆగడాలు శృతిమించడంతోతిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంతో పాటు మరికొన్ని ఆర్‌టిఏ కార్యాలయాల్లో ఏజెంట్ల ఆగడాలు శృతిమించిన నేపథ్యంలో ఏసిబికి ఫిర్యాదులు అందడంతో అధికారులు ఈ సోదాలను నిర్వహించినట్టుగా తెలిసింది. ఏజెంట్ల నుంచి ఏసిబి అధికారులు ఇప్పటికే పలు విషయాలను సేకరించినట్టుగా తెలిసింది. ఏజెంట్ల నుంచి సెల్ ఫోన్లు, ఇతరత్రా సమాచారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నట్టుగా సమాచారం. సుమారుగా రాష్ట్రవ్యాప్తంగా 28 మంది ఏజెంట్లను ఏసిబి అధికారులు అదుపులోకి వారిని ప్రశ్నించినట్టుగా తెలిసింది. ఆర్‌టిఏ కార్యాలయాల్లో అక్రమంగా వాహనాల లైసెన్సుల జారీ తదితర విషయాల్లో అధికారులు, రవాణా ఉద్యోగులు కమీషన్లు తీసుకుంటూ అక్రమ దందాలకు పాల్పడుతున్నట్టు ఏసిబి అధికారులు గుర్తించినట్టుగా సమాచారం.
సలాబత్‌పూర్ చెక్‌పోస్టులో రూ.91వేలు స్వాధీనం
మద్నూర్ మండలం సరిహద్దు సలాబత్ పూర్ వద్ద రవాణా శాఖ తనిఖీ కేంద్రంపై అర్ధరాత్రి నుంచి ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వాహనదారుల నుంచి ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా వసూలు చేసిన రూ. 91,000/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. తనిఖీ కేంద్రంలో విధుల్లో ఉన్న అధికారులు నిద్రిస్తుంటే.. ప్రైవేట్ వ్యక్తులే చెక్ పోస్ట్ ను వారి చేతిలోకి తీసుకొని లారీల వద్ద నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గమనించామన్నారు. పలువురు ప్రైవేట్ వ్యక్తులు పారిపోగా, ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించామని అన్నారు. తనిఖీలు కొనసాగిస్తామని పూర్తి వివరాలు ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు చెప్పారు. ఏసీబీ అధికారులు వచ్చిన సమాచారం తెలుసుకున్న ప్రైవేట్ వ్యక్తులు దూరప్రాంతాలకు పరుగులు తీశారు. పదేళ్ల క్రితం ఇదే తనకి కేంద్రంపై దాడులు నిర్వహించారు. పదేళ్ల తర్వాత మళ్లీ దాడులు నిర్వహించడంతో అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు భయాందోళనకు గురయ్యారు.

# నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

**29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా -నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి**

నిజామాబాద్,**జూన్26(జర్నలిస్ట్ వార్త)**:రినిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
శుక్రవారం 27 జూన్ 2025

# ఎంపీ నిధులతో త్రాగు నీటి హ్యాండ్ బోర్ మంజూరు

**కల్లూరు/జూన్26(జర్నలిస్ట్ వార్త):**
కల్లూరు మండలంలోని ముగ్గు వెంకటా పురం గ్రామం పంచాయితీ చైతన్య నగర్ లోని గుడివద్ద మంచినీటి సౌకర్యం కోసం ఎంపి నిధులతో ఖమ్మం జిల్లా టెలీకమ్ అడ్వైజర్ కమిటి డైరెక్టర్ యాసా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం మండలానికి మంజూరు చేశారు. వెంకటా పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసి కొత్తగా బోరు ప్రారంభించారు. మండలం లో పలు గ్రామ లలో త్రాగు నీటి సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ఖమ్మం జిల్లా ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి ఎంపీ నిధుల ద్వారా మండలానికి 07 త్రాగు నీటీ బోర్ల లో మంజూరు చేయగా ముందుగా ముగ్గు వెంకటా పురం గ్రామ పంచాయతీ లో గల చైతన్య నగర్ కి మంజూరు ఐనటువంటి బోర్ ని ప్రారంభించినారు.బోర్ వేసిన చోట నీరు అధికంగా పడటం తో గ్రామస్తులు సంతోషం వ్యక్తం





చేశారు. చైతన్య నగర్ ప్రజలకి నీటి సమస్యలకి పరిస్కారం చూపిన ఎంపి రామసహాయం రఘు రామిరెడ్డి,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయం శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,స్థానిక ఎమ్మెల్యే రాగమయి, మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమం లో ముగ్గు వెంకటా పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డి.ఎం.ఈ. బృందం

**ఖమ్మం బ్యూరో/జూన్26(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా. నరేందర్ కుమార్, గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇందిర ఆధ్వర్యంలో గురువారం డి.ఎం.ఈ. బృందం ఖమ్మం గురువారం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్ లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారని, ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సందర్శించి కళాశాల లో వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమీటి ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను అంతర్గత సమావేశం ద్వారా సమీక్షిస్తారు.గురువారం





డి.ఎం.ఈ. రాష్ట్ర బృందం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది, విభాగ రూం, ఫర్నీచర్ మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది, తగినంత సిబ్బంది వున్నారా, వాటర్, ఎలక్ట్రీసిటీ, శానిటేషన్ విషయాలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని వివరాలను కళాశాల ప్రిన్సిపాల్, బాధ్యతా యుతమైన ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించగా, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరించారు. మరిన్ని సదుపాయాల కోసం విస్తృతంగా చర్చించారు.రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం తో కడుతున్న ఛాంబర్ లు

## - పట్టించుకోని కమీషనర్






**మధిర/జూన్26(జర్నలిస్ట్ వార్త):**
మధిర మున్సిపాలిటీ పరిధిలో 138 కోట్లు తో నిర్మిస్తున్న అండర్ డ్రైనేజీ 21 వ వార్డ్ లో అండర్ డ్రైనేజీ వర్క్ లో నిన్న కట్టిన ఛాంబర్ లు చిన్నపాటి వర్షానికే ఉదయం కూలి పోయాయి. కూలి పోయిన చాంబర్ లను సిబ్బంది నిర్మాణం పనులు చెప్పటారు. చిన్న పిల్లల కు , మోటార్ సైకిల్ కి కూడా దారి లేక, ఇబంది పడుతున్న పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. సగం పనుల ను వదిలేసి మళ్ళీ వేరే పనులు చేస్తున్న సిబ్బంది పని తిరుపై ఏమైనా అడిగితే మాకు టార్గెట్ లు వున్నాయి.తొందర గా పనులు అయిపోవాలి అని చెపుతున్నా దాటావేస్తున్నారు. వర్ష కాలం లో కడుతున్న ఛాంబర్ లో సిమెంట్ కొట్టుకుపోయి కులుతూ న్నాయని .తర్వాత చాంబర్స్ కుంగే అవకాశం వుందిని.ఇంకా పెద్ద వర్షాల కి తట్టుకోలేవ్ అని వేడుకొంటున్నారు. మాకు ఈ అండర్ డ్రైనేజీ వద్దు అని.ఎప్పటి లాగేఉంచాలి అని కోరుకొంటున్నారు. ముందు మా గల్లీ లో అన్ని రోడ్డు ల కి సీసీ రోడ్స్ సంక్షన్ చేయ౦డి అని, మాకు మంచి నీరు మంచిగా ఇస్తే చాలని.. మేము ఏమి అడగలేదు ఈ అండర్ డ్రైనేజీ అనిఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని 21 వార్డ్ ప్రజలు వారి బాధని వివరించారు.

# మత్తు మహమ్మారి వలలో పడొద్దు

## -జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్

**నర్సంపేట/జూన్26( జర్నలిస్ట్ వార్త):**
మత్తు మహమ్మారి వలలో పడొద్దనిజాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. గురువారం నర్సంపేట మినీ స్టేడియంలో అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్బంగా. జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సైకాలజిస్ట్ డా:అశోక్ మాట్లాడుతూ నాడు నర్సంపేట మినీ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ సహకారంతో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మన ప్రేమి అవార్డు గ్రహీత గోకారామస్వామి తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో




ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ద్వారా డ్రగ్స్,గుట్కా, గంజాయి జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయని, సంబంధిత శాఖలు మరింత నిఘా పెంచాల్సిన అవసరం ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచాలని, డ్రగ్స్ లో ఉండే కెఫిన్ అనే పదార్థం ఆరు సెకండ్లలో బ్రెయిన్ లోని రక్తప్రసరణ కందుతుందని తద్వారా యువత ఒక రకమైన ఫాల్స్ బ్రాంతికి గురై ,పదేపదే అదే రకమైన అనుభవాలను కావాలని కోరుతూ, బానిసలుగా మారతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పూల్లూరు శ్రీనివాస్, గోక వినోద్, బెజ్జంకి ప్రభాకర్, ఆడపు సదానందం, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలలో ఇందిరమ్మ ఇంటి సంబరాలు

## -హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు...

**చెన్నారావుపేట/జూన్26(జర్నలిస్ట్ వార్త):**
పేదోడి కలని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..మండలంలోని ఉమ్మడి ఎల్లాయగూడెం బోడ మాణిక్యం తండా మాధవనగర్ నెంబర్ 3 కాలనీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ



లబ్ధిదారులకు గురువారం ఇందిరమ్మ గృహ నిర్మాణ ముగ్గు పోసి భూమి పూజలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉందని వారు అన్నారు.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధుమధు సుధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, భూక్య మోహన్ నాయక్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈర్యా నాయక్ మాజీ అధ్యక్షుడు బాలాజీ,భోజ్య,మాజీ వార్డ్ సభ్యులు ప్రశాంత్,అనీల్,దంజ్య,సంజీవ, అర్జున్ యూ వరాజు పూల్ సింగ్ రనీజ , స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ ఏఈ,పంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**పర్వతగిరి/జూన్26(జర్నలిస్ట్ వార్త):**
దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో శంకర్ నాయక్ కి సమ్మె నోటీసు యూనియన్ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లసాధనకై జూలై 9వ తేదీన సార్వత్రిక సమ్మెను




విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని ఉద్యోగ భద్రత కల్పించి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని పి ఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్, ఉపాధ్యక్షులు వడ్డే కుమారస్వామి, సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ అండ్ యూనియన్ జిల్లా కార్యదర్శి గజ్జల మౌనిక, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నిరోధక ప్రతిజ్ఞ

**నర్సంపేట/జూన్26(జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన కళాశాల విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేయించారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ యువత మత్తు కు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం




చేసుకుంటున్నారు అని,చెడు అలవాట్ల వల్ల శారీరకంగా, మానసికంగా దెబ్బతింటున్నారని, సరఫరాదారులు పాఠశాలలు ,కళాశాలలు మరియు విశ్వవిద్యాలయల ను టార్గెట్ చేస్తూ డ్రగ్స్ సరఫరా చేయడంతో ముఖ్యంగా విద్యార్థులు,యువత వీటి బారిన అధికంగా పడుతున్నారని,కావున తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపడానికి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.యాంటి డ్రగ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు మాదకద్రవ్యాల నియంత్రణ పై అవగాహన కోసం తెలంగాణ యాంటి నార్కోటిక్ భ్యూరో రూపొందించిన ప్రతిజ్ఞ ను విద్యార్థులతో చేయించారు.కార్యక్రమంలో యాంటి డ్రగ్ సెల్ సభ్యులు డా.రాజీరు,డాక్టర్ సంధ్య,వైస్ ప్రిన్సిపాల్ డా.భైరి సత్యనారాయణ, అకాడమీక్ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, ఎస్ కమలాకర్, డా.సోమయ్య .గాయత్రి, ఎస్.రజిత, ఆర్.రుద్రాణి, డా.భద్రు,గణేష్,రమేష్,డా.గ్లోరీ,మాధవి, నిజాం,డా.లక్ష్మి పాల్గొన్నారు

# అసావత్ బాలోజి ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి/జూన్ 26(జర్నలిస్ట్ వార్త):** ఇటీవలే ప్రమాదవశాత్తు గాయపడిన పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామం ఎన్. జీ.తండా వాసి అసవత్ బాలోజీ హైదరాబాదులోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గురువారం హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

# ప్రైవేట్ టీచర్స్ డిమాండ్లకు తక్షణమే పరిష్కారించాలి



**ఖమ్మం/జూన్26(జర్నలిస్ట్ వార్త):** ఎన్నో ఏళ్ల నుండి పరిష్కారం గాని ప్రైవేటు టీచర్స్ న్యాయమైన డిమాండ్లను తక్షణమే స్కూల్ యాజమాన్యాలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ( టీపీటీఫ్) జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ, చాలా స్కూల్స్ లో ప్రైవేట్ టీచర్స్ కు పిఎఫ్ కాని, ఈఎస్ఐ కాని కట్టటం అని లేదని, రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సెలవు దినాలను అమలు చేయకుండా ప్రైవేటు టీచర్స్ ను ఇబ్బంది పెడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ప్రైవేట్ టీచర్స్ ,అధ్యాపకుల జీవితాలను కూడా పెంచాలనీ 1994 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ - 1 ప్రకారం ప్రతి ప్రవేట్ స్కూల్స్ కు అనుమతులు తప్పని సరి ఉండాలని, ప్రైవేటు టీచర్స్ కు 50 శాతం జీతభత్యాలు ఇవ్వాలని అన్నారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న, నేటీకి కొన్ని స్కూల్స్ లో టీచర్స్ కు ఏప్రిల్ నెల జీతాలు కూడా ఇవ్వలేకపోవడం బాధాకరమని,అట్టి స్కూల్స్ తక్షణమే ఒకటి - రెండు రోజుల్లో టీచర్స్ కు జీతాలు అందించాలని , అలా అందించకపోతే స్కూల్స్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

నేటి వరకు గుర్తింపు లేకుండా దొడ్డి దారిన నడుస్తున్న ప్రైవేట్ స్కూల్స్ కు ఆయా స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వం నుండి గుర్తింపు తెచ్చుకొని నడపాలని అన్నారు.ట్రస్మా లో ఉన్న కొందరు యాజమాన్యాలు నియంతృత్వ పోకడల వల్ల , టీచర్స్ కు, యాజమాన్యం కు నష్టం వాటిల్లుతుందని అన్నారు.పి.ఎఫ్, ఇఎస్ఐ, గ్రాడ్యూటి మరియు ప్రభుత్వ సెలవు దినాలను ప్రైవేట్ టీచర్స్ కు వర్తింప చేసే విధంగా యాజమాన్యాలు కృషి చేయాలని అన్నారు. స్కూల్ యాజమాన్యాల మాటలు నమ్మితే ,ప్రైవేట్ టీచర్స్ కు నష్టం జరుగుతుందని, ఇప్పటికే ప్రైవేటు టీచర్ సంఘాన్ని అంతం చేయాలని యాజమాన్యాలు చూస్తున్నారని,టీచర్స్ అందరు టిపిటిఎఫ్ కు అండగా నిలబడాలని అన్నారు.

అతి త్వరలో టి పి టి ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ట్రస్మా నాయకులను కలిసి ప్రైవేట్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల మీద వినతి పత్రం ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌహన్, శ్రీనివాస్,డేవిడ్,నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వాకిటి శ్రీహరి కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

# వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్

**హైదరాబాద్/జూన్ 26 (జర్నలిస్ట్ వార్త):ం**

నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని డాక్టర్ చంటి ముదిరాజ్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా గురువారంకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ బంజారా హిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లోనీ మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులందరినీ మంత్రి ఆప్యాయంగా, సాదరంగా



ఆహ్వానించి సభ్యులను శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తు,అన్ని వర్గాల సమస్యలు,ఆర్థికాభివృద్ధి, రాజకీయ అవకాశాలకు కృషి చేస్తా అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామన్నరు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యారా కార్తీక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్, ముచ్చర్ల మల్లేష్, పందుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మిద్దాం





ధర్మసాగర్/జూన్ 26(జర్నలిస్ట్ వార్త):
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డే ఆఫ్ డ్రగ్ అబ్యూస్ అండ్ హ్యూమన్ ట్రాఫికింగ్ 26 జూన్ పురస్కరించుకొని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు రామకృష్ణ సమన్వయకర్తగా విద్యార్థులకు "అవగాహన శిబిరం గురువారం నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ , మత్తు పదార్థాలైన గంజాయి , హెరాయిన్ ,కోకా ఇన్, మద్యపానం, ధూమపానం లాంటి సేవనం వల్ల ఎన్నో శారీరక, మానసిక ,సామాజిక ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్య జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు యువత డ్రగ్స్ బారిన పడకుండా మత్తులో జీవనాలు ముగిపాలు చేసుకోకుండా డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, పద్మజా, రాజమ్మ ,కిరణ్మయి ప్రసన్న, రమ్యశ్రీ ,తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం.

**వేలేరు/జూన్ 26/(జర్నలిస్ట్ వార్త):**మాదకద్రవ్యాల వాడకంవలన కలిగే నష్టాల గూర్చి గురువారం వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాచరిషత్ పాఠశాలలో మండలంలోని వివిధపాఠశాలల విద్యార్థులకు వేలేరు ఎసై ఎ సురేష్ ఆద్వర్యంలో వ్యాసరచన పోటీ పరీక్షను నిర్వహించి ప్రధమ. ద్వితీయ, తృతీయ స్థాయిలో విజేతలైన వారికి బహుమతులను అందించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధులుగా ఎంఆర్ కోమి, ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న, మండలవిద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి తదితరులు హాజరై మాదకద్రవ్యాల వాడకం గూర్చి కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం పర్యటన.

**వేలేరు/జూన్26/(జర్నలిస్ట్ వార్త):**కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల పారిశుధ్య స్థిగతులు, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన, మరుగుదొడ్ల నిర్వహణ, ప్లాస్టిక్ వాడకం గూర్చి స్వచ్చ సర్వేక్షణ్ కేంద్రం సర్వేలో బాగంగా గురువారం కేంద్ర బృందం సభ్యుడు మధు, ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న ఆద్వర్యంలో వేలేరు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలను, క్రిస్టియన్ సంస్థలు, ప్రభుత్వపాఠశాలలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు, ప్రభుత్వ సంస్థలు, వలుగృహసముదాయాలను పరిశీలిండం జరిగింది. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యుడు మధు, ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న, ఎంపిఒ భాస్కర్, ఎపిఒ విజయ, కార్యదర్శి రవిందర్, డాక్టర్ మమత, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ అనిత, కారోబార్ సిద్దేశ్వర కళ్యణ్,ల్యాబ్ టెక్నీషియాన్ రాజేశ్వ రి, ఎన్ సిడి స్టాఫ్ నర్సు రవళి,పిహెచ్సీ సిబ్బంది జిల్లెల్ల స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం




**రాయపర్తి/జూన్ 26(జర్నలిస్ట్ వార్త):**పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితురాలి కుటుంబానికి తోటి మిత్రులు గురువారం ఆర్థిక సహాయం చేశారు.మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005 - 2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన ఐత రజిత తల్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందింది. తోటి మిత్రులు దశ దినకర్మ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పదవ తరగతి బ్యాచ్ లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటామని తెలిపారు. 20 సంవత్సరాలు అవుతున్న కలిసి చదువుకున్న అభిమానాన్ని మరువకుండా ఇప్పటికి అందరూ ఐక్యతగా ఉండడం అభినందనీయం అని స్థానికులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పరమేశ్వర్, ఉండాటీ సురేష్, టి మహేశ్వరి, ఐత రాజు,ఐత రాజేష్, ఉండాడి రవీందర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుంటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి/జూన్26(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కొత్తూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కందికట్ల కొమురమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా గురువారం మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య,కందికట్ల సంతోష్,కందికట్ల కొమురయ్య,చిర్ర బాబు,దొమ్మటి కుమారస్వామి,అంబటి కుమారస్వామినాలం రవి,బోనగిరి సంపత్,తాణికొండ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## వరాల రామారావు కి చిత్ర పాటలనికి నివాళ్లు



**తల్లాడ/జూన్26(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ తండ్రి వారాల రామారావు, కోట వెంకయ్య కి గురువారం తల్లాడ మండలం నాయకులు నివాళు లర్పించి చిత్రపటానికి పూలమాలు వేశారు . ఈ కార్యక్రమం లో వీరబాబు ముదిరాజ్. తోట శ్రీకాంత్. బలరాం కళ్యాణ్ వెంకటయ్య తుమ్మలపల్లి రమేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం అందించాలి

**- వర్ధన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్.**

**- ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్ బహూకరణ**



**వర్ధన్నపేట/జూన్26(జర్నలిస్ట్ వార్త):**ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందాలంటే గ్రామస్తుల కృషి సహకారం ఎంతో అవసరమని వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్ కుమార్ అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఫోర్ లేయర్స్ సింటెక్స్ వాటర్ ట్యాంక్ ను వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కృష్ణ జ్యువెలర్స్ యజమాని ప్రకాష్ బహూకరించారు. వాటర్ ట్యాంక్ బహుకరించిన ప్రకాశం ను ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అవసరతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు తన వంతుగా సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేసుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ బడి అభివృద్ధికి గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, ఎన్నారైలు, పూర్వ విద్యార్థులు సహకారం ఎంతో అవసరం అన్నారు. మనబడినీ మనం బాగు చేసుకుని ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ కు దీటుగా ఉచితంగా ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని ఎంతమంది విద్యార్థులు స్కూల్లో చేరిన ఉత్తమ విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులము సిద్ధంగా ఉన్నామని విద్యార్థుల మౌలిక వసతుల కల్పనకు గ్రామస్తులు ముందుకు వచ్చి తమ వంతుగా సహకారం అందించాలని కోరారు . వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలను ఉన్నత స్థానంలో ఉంచే విధంగా కృషి చేయాలని, గ్రామస్తుల సహకారం ఉంటేనే ప్రభుత్వ పడి బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కుమారస్వామి, మనుజందర్ రెడ్డి, అశోక్, బరిగల దేవయ్య, కళ్యాణి, రోహిణి , ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



**పర్వతగిరి/జూన్26(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాలలో చదివే 300 విద్యార్థిని విద్యార్థులకు ఇదే పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థితిలోకి ఎదిగిన పర్వతగిరి గ్రామ వాస్తవ్యులు జూలపల్లి సంపత్ రావు వారి కూతురు కీర్తిశేషులు నీలిమ జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనం తినుటకు గాను స్టీల్ ప్లేట్లను రాగిజావ త్రాగడానికి స్టీలు గ్లాసులను ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు కి గురువారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివినందుకు నేను ఎంతో గర్వపడుతున్నానని మీలో ఎవరైనా డాక్టర్ లాంటి ఉన్నత చదువులు చదువుకోవడానికి మా కుటుంబం తరపున ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారి కుమారుడు నితిన్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్ కు సంబంధించిన ప్రణాళికను అంచనా వేసుకుని చదవాలని వృత్తి విద్యల పట్ల శ్రద్ధ వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**పర్వతగిరి/జూన్26(జర్నలిస్ట్ వార్త):**
విద్యుత్ షాక కు గురైన మండలంలోని ఏనుగల్లు గ్రామ శివారు ఎన్ జి తండ కు చెందిన అసవత్ బాలాజీ హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్, ఏనుగల్ వాసి బోయినపల్లి వినోద్ కుమార్. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి వారికి మనో ధైర్యం చెప్పారు. విద్యుత్ శాఖ సీ ఎం డీ తో మాట్లాడి బాధితుని భార్య కు ఉద్యోగం ఇప్పించాలని కోరాడు.

# గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి



**పర్వతగిరి/జూన్26(జర్నలిస్ట్ వార్త):** గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. గురువారం మండలంలోని రావూరు గ్రామ శివారు గుగులోత్ తండాలో -జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహనా, ప్రయోజన కార్యక్రమాన్ని ఏర్పాటుశారు. ఈ కార్యక్రమానికి హాజరై అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ తండాల్లో సౌకర్యాలు కల్పించడానికి గాను ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ డబ్లు వో సౌజన్య,లీడ్ బ్యాంక్ మేనేజర్ హవెలి రాజు, జిల్లా సివిల్ సప్లై అధికారి కిష్టయ్య, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీవో సుశీల్ కుమార్, ఏపీఎం కృష్ణమూర్తి, ఎంపీవో శేషు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో

# ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### -మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని ప్రారంభించిన సీఐ మధు

**మధిర/జూన్26(జర్నలిస్ట్ వార్త):**
మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సీఐ మధు అన్నారు. గురువారం మధిర నియోజకవర్గంలోఅంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని సీఐ మధు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని కృష్ణాపురం బీసీ హాస్టల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ కార్యక్రమాన్ని జండా ఊపి సిఐ ప్రారంభించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి , యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా %జ×% మాట్లాడుతూ యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా నిలుస్తూన్న మాధకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి




భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. మండలం గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారూ.మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపాధ్యాయులకు, యాంటీ డ్రగ్ కమిటీలకు, డయల్ 100,1908, పోలీస్ వారికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

**సత్తుపల్లి/జూన్26(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి తో పాటు మండలం లో 44.6ఎం ఎం శాతం వర్షపాతం నమోదు అయినట్లు వ్యవసాయ శాఖ అధికారి వై.శ్రీనివాసరావు తెలియజేశారు. వర్షాలు విస్తారంగా కురవడం తో రైతులు పంటల సాగు పై దృష్టి పెడుతున్నారు. ఈ వర్షాకాలం లో ముఖ్యంగా వరి 21 వేల ఎకరాలు, పామ్ ఆయిల్ 8500 ఎకరాలలో సాగు చేసే అవకాశం ఉందని ఏ ఓ తెలిపారు.అత్యధికం గా వేంసూర్..



అత్యల్పం ఎర్రుపాలెం.ఖమ్మం జిల్లాలో బుదవారం నుండి గురువారం ఉదయం వరకు 632.0మి.మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.అత్యధికంగా వేం సుర్ 53.2, అత్యల్పం గా ఎర్రూపాలెం 8.6,సింగరేణి 31.0,కారేపల్లి 28.6, రఘునాదపాలెం 24.4, ఖమ్మం రూరల్36.2,వైరా44.2,సత్తుపల్లి44.6, ఖమ్మం అర్బన్30.6, మధిర 21.4 వర్షపాతం నమోదు అయినట్లు తెలిపారు.సత్తుపల్లి సింగరేణి బొగ్గు ఉత్పత్తి కి ఆటంకం కలిగింది. కాగా వర్షం కారణంగా కిష్టరం ఓ సీ లో33.0 ఎం. ఎం గా వర్షపాతం నమోదు అవ్వగా 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ఆగిపోగా, 50 వేల సియుఎం ఓబి పనులు నిలిచిపోయాయి.

# వర్షాకాలం ప్రజలకు విద్యుత్ శాఖ సూచనలు



**సత్తుపల్లి/జూన్26(జర్నలిస్టు వార్త):**
వర్షాలు విరివి గా కురుస్తున్న నేపథ్యం లో విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఇళ్లల్లో బట్టలు అరవేసుందుకు ఇనుప తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడొద్దన్నారు . అలాగే తడిసిన విద్యుత్ స్తంభాలు ను ముట్టుకోవద్దని తెలిపారు. ఇళ్లల్లో విద్యుత్ వైర్లు మరమ్మతులకు గురైతే వాటిని తడి చేతులతో పట్టుకోవద్దని ఏమైనా సమస్యలు అంటే విద్యుత్ శాఖ అధికారులు కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇళ్లలో వాడే గిజర్లు, వాటర్ హీటర్ ల విషయం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. చిన్న పిల్లలు ను విద్యుత్ స్తంభాలు వద్దకు గానీ కరెంటు వైర్ల దగ్గరగా రాకుండా, తడిసిన స్విచ్ బోర్డు తాకకుండా చూడాలని సూచించారు. ఎక్కడన్నా విద్యుత్ తీగలు తెగిన వెంటనే మా శాఖ సిబ్బంది కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

### చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా -ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



ములుగు,**జూన్26(జర్నలిస్ట్ వార్త):**రితెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం' అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,' అని అన్నారు.
ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి' అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

# రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి

## జక్కి శ్రీకాంత్



**వర్ధన్నపేట/జూన్26(జర్నలిస్ట్ వార్త):**రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని జక్కి శ్రీకాంత్ అన్నారు గురువారం వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో చత్రపతి సాహూ మహారాజు 151 జయంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్, తెలంగాణ దళిత స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చిన్నపెల్లి కృష్ణ, ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ జంగిల్ భాస్కర్. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశంలో అంటారా అనితనాన్ని విముక్తి చేయడం కోసం భారతదేశంలోనే మొదటగా రిజర్వేషన్లు స్థాపించి తన రాజ్యంలో కులాలకు మతాలకు అతీతంగా రిజర్వేషన్ కల్పించిన గొప్ప నాయకుడు రిజర్వేషన్ పితామహుడు సాహు మహారాజని అన్నారు. ఆయన ప్రజాస్వామ్యవాది సంఘసంస్కర్త , ప్రగతిశీల విధానాలను అమలు చేసిన విప్లవకారుడు సాహు మారాలని అన్నారు ఈ కార్యక్రమంలో కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి

### రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కల్యాణ్

రాజమండ్రి,**జూన్26(జర్నలిస్ట్ వార్త):**రి రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం అంకురార్పణ జరిగింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గోదావరి తీర ప్రాంత అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు.శంకుస్థాపన కార్యక్రమం అనంతరం కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న రూ.375 కోట్ల నిధులతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని గజేంద్ర సింగ్ షెకావత్, పవన్ కల్యాణ్ తిలకించారు. అనంతరం, గోదావరి తీరంలోని రివర్ ఫ్రంట్ వ్యూ పాయింట్ నుంచి అఖండ గోదావరి ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిన



ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పర్యాటకం గణనీయంగా వృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. వీరితో పాటు కూటమి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, గిడ్డి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా హాజరయ్యారు.అలాగే, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.